అభ్యసన సామర్థ్యాలు పెంచేలా కృషి చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈవో వెంకటయ్య గౌడ్

పెద్దేముల్, జూలై31 : అభ్యసన సామర్థ్యాలు పెంచేలా ప్రతి ఉపాధ్యాయుడు టీఎల్ఎంల సహాయంతో బోధించాలని మండల ఎంఈవో వెంకటయ్యగౌడ్ అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఎన్ఏఎస్-2024 ఓరియెంటేషన్ ప్రోగ్రామ్‌లో భాగంగా మొదటి రోజు మండల స్థాయి స్కూల్ కాంప్లెక్స్ సమావేశాన్ని నిర్వహించారు. శిక్షణలో భాగంగా ఆర్పీలు బందెప్ప, నర్సిరెడ్డి, రమేశ్,ప్రియాంక ప్రాథమిక స్థాయిలో 3వ తరగతి విద్యార్థులకు తెలుగు, ఆంగ్లం, గణితం, ఈవీఎస్ సబ్జెక్టులలో అభ్యసన సామర్థ్యాల ఆధారంగా ప్రశ్నా పత్రాల తయారీ, నవంబర్-2024లో నిర్వహించ బోయే ఎన్ఏఎస్-2024 పరీక్షకు విద్యార్థులను ఏ విధంగా సంసిద్ధులను చేయాలనే అంశాలపై తోటి ఉపాధ్యాయులకు శిక్షణను అందించారు.కార్యక్రమంలో మండల ఎఫ్ఎల్ఎన్ నోడల్ ఆఫీసర్ నర్సింగ్‌రావు, పెద్దేముల్ కాంప్లెక్స్ హెచ్ఎం సునీతా, మండల ఉపాధ్యాయులు, పెద్దేముల్ మండల శాఖ పీఆర్‌టీయూ అధ్యక్షుడు బి.రాజశేఖర్,ప్రధాన కార్యదర్శి పోల నవీన్ కుమార్, గోబ్యానాయక్, తపస్ సంఘం నాయకులు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

అందరి మన్ననలు పొందిన సంగప్ప



సంగప్పను సన్మానిస్తున్న ఎంఈవో వెంకటయ్య గౌడ్, ఉపాధ్యాయులు

పెద్దేముల్, జూలై 31 : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పదవీ విరమణ పొందిన పెద్దేముల్ తండా ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు సంగప్పను బుధవారం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎంఈవో వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ సంగప్ప ఉపాధ్యాయుడిగా విద్యార్థుల తల్లిదండ్రుల,విద్యాశాఖ ఉన్నతాధికారుల మన్ననలను పొందారన్నారు. పాఠశాలలను అభివృద్ధి పథంలో నడిపించడానికి ఎనలేని కృషి చేశారన్నారు.కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్ఎంలు సునీతా, నర్సింగ్‌రావు, అక్క మాదేవి, అన్నపూర్ణ, గోబ్యానాయక్, నర్సిరెడ్డి, మండల పీఆర్‌టీయూ అధ్యక్షుడు బి. రాజ శేఖర్, ప్రధాన కార్యదర్శి నవీన్‌కుమార్, ప్రముఖ కవి, గజల్ రచయిత ద్యావరి నరేందర్ రెడ్డి, ఉపాధ్యాయులు రవికాంత్ రెడ్డి, బందెప్ప, గోపికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పరీక్షకు సన్నద్ధం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఆర్‌పీ నాగరాజు

బొంరాస్‌పేట, జూలై 31 : విద్యార్థుల సామర్థ్యాలను అంచనా వేయడానికి త్వరలో నిర్వహించే జాతీయ సాధన సర్వే పరీక్షకు విద్యార్థులను సన్నద్ధం చేయాలని ఎస్ఆర్‌పి నాగరాజు ఉపాధ్యాయులకు సూచించారు. బుధవారం బొంరాస్‌పేట జడ్పీ ఉన్నత పాఠ శాలలో నిర్వహించిన స్కూల్ కాంప్లెక్స్ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. న్యాస్ పరీక్షకు విద్యార్థులను ఏ విధంగా సిద్ధం చేయాలో ఎస్ఆర్‌పీతో పాటు ఏఎంవో రాంమస్తా ఉపాధ్యాయులకు వివరించారు. బుధవారం నిర్వహించిన సమావేశానికి స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలల నుంచి సగం మంది ఉపాధ్యాయులు హాజరయ్యారు. మిగిలిన సగం మంది ఉపాధ్యాయులతో గురువారం సమావేశం నిర్వహించనున్నారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులతో పాటు సీఆర్‌పీ సోమ్లా పాల్గొన్నారు.

యువకుల శ్రమదానం

కులకచర్ల, జూలై 31: మానవ సేవయే మాధవ సేవగా తలచిన యువకులు కులకచర్ల మండలం పిరంపల్లి గ్రామంలో వర్షానికి పాడైన రోడ్డుకు మట్టిని పోసి శ్రమదానం చేసి రోడ్డును బాగుచేశారు. పిరంపల్లి రోడ్డును శ్రమదానం ద్వారా బాగుచేసిన యువకులను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో యువకులు కమ్మరి రమేష్, వెంకటయ్య, నాగరాజు, మంగలి శ్రీనివాస్, బక్కని చంద్రయ్య, కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు చింతకాయల జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

తప్పుల తడకగా ఓటరు లిస్ట్..తహసీల్దార్‌కు ఫిర్యాదు

తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

కులకచర్ల, జూలై 31: బీఎల్వోల నిర్లక్ష్యం వల్ల ఓటర్ లిస్ట్ తప్పుల తడకగా తయారు చేశారని బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు గాదె మహిపాల్ ముదిరాజ్ అన్నారు. గురువారం కులకచర్ల బీజేపీమండల శాఖ అధ్యక్షుడు జెమిని సురేశ్ ఆధ్వర్యంలో కుల్కచర్ల మండలంలోని ఓటర్ లిస్ట్ పొరపాట్లపై తహసీల్దార్ కు మెమోరండం సమర్పించారు. ఈ కార్యక్రమంలో కులకచర్ల మాజీ సర్పంచ్ డాక్టర్ జానకీరామ్ చౌహాన్, మండల కోశాధికారి కాటన్ పల్లి మహిపాల్, మండల కార్యదర్శి కొండ ఆంజనేయులు, కిసాన్ మోర్చా జిల్లా ఎగ్జిక్యూటీవ్ మెంబర్ ఏదుల సంతోశ్ గౌడ్, మామిళ్ళ అంజిలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమసేవలతో ఆదర్శంగా..

పరిగి, జూలై 31: అంకితభావంతో పనిచేసి పరిగి బీసీ బాలికల హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ చంద్రకళ పదవికే వన్నె తెచ్చారని పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి కొనియాడారు. బుధవారం పరిగి బీసీ బాలికల హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ చంద్రకళ పదవీ విరమణ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయురాలిగా, ప్రధానోపాధ్యాయురాలిగా, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్‌గా చంద్రకళ చక్కగా పనిచేసి విద్యార్థుల అభిమానాన్ని చూరగొన్నారని చెప్పారు. ఉత్తమ సేవలు అందించడం ద్వారా అందరికీ ఆదర్శంగా నిలిచారన్నారు. ఈ సందర్భంగా చంద్రకళ-ఆంజనేయులు దంపతులను మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి సన్మానించారు. పదవీ విరమణ చేసిన చంద్రకళ తన స్వంత ఖర్చులతో హాస్టల్ విద్యార్థినులకు డీబీసీడబ్ల్యువొ ఉపేందర్ చేతులమీదుగా గొడుగులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్, పీఏసీఎస్ చైర్మన్ కొప్పుల శ్యాసుందర్‌రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కొప్పుల అనిల్‌రెడ్డి, మాజీ ఎంపీపీ కరణం అరవిందరావు,



చంద్రకళ-ఆంజనేయులు దంపతులను సన్మానిస్తున్న మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి

మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సురేందర్, నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఎస్.భాస్కర్, కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ టీచర్లు సమయపాలన పాటించాలి

పెద్దేముల్, జూలై 31: అంగన్‌వాడీ కేంద్రాల్లో టీచర్లు ప్రతి రోజు సమయానికి అందుబాటులో ఉండాలని తాండూరు సీడీపీవో లక్షీ అన్నారు. బుధవారం మండల పరిధిలోని గాజీపూర్ అంగన్‌వాడీ కేంద్రంలో ఆయా అంగన్‌వాడీ టీచర్లతో పెద్దేముల్ క్లస్టర్ సెక్టార్ సమావేశాన్ని నిర్వహించి పలు అంశాలపై సమీక్షించారు. ఆయా అంగన్‌వాడీ సెం టర్ల నెలవారి నివేదికలను, పలు రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి రోజు అంగన్‌వాడీ కేంద్రాల్లో టీచర్లు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు అందుబాటులో ఉంటూ పూర్వ ప్రాథమిక విద్యకు సంబంధించిన కృత్యాలను చేయించాలన్నారు. వారాల వారీగా కృత్యాలను తప్పని సరిగా చేయించాలని, రికార్డులను ఎప్పటికప్పుడు నమోదు చేసి పెట్టుకోవాలన్నారు. అదే విధంగా ప్రతి నెల 5వ తేదీలోపు చిన్నారుల ఎత్తు, బరువు, చుట్టుకొలతలను ఎన్‌హెచ్‌టీఎస్, పోషణ ట్రాకర్ యాప్‌లలో నమోదు చేయాలన్నారు. గత నెలలో ఏమి కృత్యాలను చేయించారు,తదుపరి నెలలో ఏమి కృత్యాలను విద్యార్థులకు చేయిం చాలో ప్రణాళిక

సమావేశంలో మాట్లాడుతున్న తాండూరు సీడీపీవో లక్ష్మి

చేసుకోవాలన్నారు.కార్యక్రమంలో పెద్దేముల్ క్లస్టర్ ఐసీడీయస్ సూపర్ వైజర్ రాణి,ఆయా గ్రామాల అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

కులకచర్ల, జూలై 31: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు శ్రీ రామలింగేశ్వర డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కామేశ్వరి, కోఆర్డినేటర్ బి. వెంకటేశ్వర్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆగస్టు 18 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అడ్మిషన్ పొందడానికి ముందు వివరాలకు అధ్యయన కేంద్రంలో లేదా సెల్ నంబర్ 9441679846 లో సంప్రదించాలన్నారు. ద్వితీయ, తృతీయ సంవత్సరం విద్యార్థులు ఆగస్టు 18 లోపు ట్యూషన్ ఫీజు చెల్లించాలని సూచించారు.

మండల విద్యాధికారి బదిలీ

పరిగి, జూలై 31 ః పరిగి మండల విద్యాధికారిగా కొనసాగుతున్న ఎం.హరి శ్చంద్ర బదిలీ అయ్యారు. మేడ్చల్ జిల్లా బాలానగర్ మండల విద్యాధికారిగా హరిశ్చంద్ర నియమితులయ్యారు. దోమ మండల విద్యాధికారిగా పనిచేస్తున్న హరిశ్చంద్ర పరిగి, పూడూరు రెండు మండలాల ఇన్‌చార్జీ ఎంఈవోగా పని చేశారు.

రైతు బీమా దరఖాస్తుకు

ఐదు రోజులే గడువు

కులకచర్ల, జూలై 31: రైతు బీమా పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి ఇంకా ఐదు రోజులే గడువు ఉందని కులకచర్ల మండల వ్యవసాయ అధికారి వీరస్వామి అన్నారు. బుధవారం చౌడాపూర్ మండల కేంద్రంలో ని రైతు వేదికలో రైతు బీమా పథకం గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లా డుతూ కొత్తగా పట్టాదారు పాసు పుస్తకం పొంది ధరణి పోర్టల్ లో రిజిస్ట్రేషన్ 28-06-2024 కి పూర్తి చేసుకొన్న ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు, సాధారణ పట్టాలు పొందిన 18 నుంచి 59 సంవత్సరాలు ఉన్న రైతులు రైతు బీమా పథకాని కి దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఆధార్ కార్డు లో వయసు 14-08-1965 నుంచి 14-08-2006 మధ్య వున్న రైతులు అర్హులు అని తెలిపారు. రైతు బీమా దరఖాస్తు చేసుకోవడానికి కావలిసిన పత్రాలు ఉండాలని రైతు పట్టా పాస్ పుస్తకం, ఆధార్ కార్డు జిరాక్స్, నామిని ఆధార్ కార్డు జిరాక్స్, రైతు బీమా దరఖాస్తు ఫారం ఉండాలని అన్నారు. దరఖాస్తులను రైతు స్వయంగా వెళ్లి సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారికి ఆగస్టు 5వ తేదీలోగా అందజేయాలని తెలిపారు. పట్టాదారు పుస్తకం ఉండి ఇంతకుముందు నమోదు చేసుకొనని రైతులు కూడా పూర్తి వివరాలతో సంబంధిత ఏఈవో ను సంప్రదించాలి సూచించారు.

సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

బషీరాబాద్, జూలై 31 మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ పాఠశాలలో బుధవారం విద్యార్థులకు పోలీసులు అవగాహన సదస్సు నిర్వహించారు. కళాజాత బృందం విద్యార్థులకు మానవ అక్ర మ రవాణా, ఉమెన్ సేఫ్టీ అండ్ సెక్యూరిటీ, బాల్య వివాహాలు, సైబర్ నేరాల గురించి తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఏదైనా సమస్య ఉంటే 100 లేదా 1098కు డయల్ చేయాలని సూచించారు ఎవరైనా పాఠశాల ఆవరణలో గాని తమ ఇంటి దగ్గర గాని అసభ్యంగా ప్రవర్తించినప్పుడు 1081 డయల్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు ఉన్నారు.

బీజేపీ నాయకుల ముందస్తు అరెస్ట్

కులకచర్ల, జూలై 31: సివిల్ సప్లై గోదాముల్లో పనిచేస్తున్న కార్మికులను తక్షణమే పర్మినెంట్ చేయాలని, ఆశ వర్కర్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు ఆందోళనకు బయలు దేరుతున్న బీజేపీ నాయకులను కులకచర్ల పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. అరెస్ట్ అయిన వారిలో మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సౌమ్య వెంకటరామిరెడ్డి, బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్ ముదిరాజ్, ఓబీసీ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు చెనిమిళ్ల చంద్ర లింగం, కిసాన్ మోర్చా జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఏదుల సంతోశ్‌గౌడ్, మండల కోశాధికార్లి మహిపాల్, యువనాయకుడే కటికే నవీన్ ఉన్నారు.

సంతకు వచ్చిన వ్యక్తి ఆకస్మిక మృతి

కులకచర్ల, జులై 31: చౌడాపూర్‌లో వారాంతపు సంతకు వచ్చిన వ్యక్తి తిరిగిరానిలోకాలకు చేరిన ఘటన కుల్కచర్ల పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. చౌడాపూర్ మండల పరిధిలోని మక్త వెంకటాపూర్ గ్రామానికి చెందిన బుగ్నా నాయక్ (65) చౌడాపూర్ లో జరిగే వారాంతపు సంతకు కూరగాయలు కొనేందుకు వచ్చారు.
చౌడాపూర్ లో కొనసాగే మార్కెట్‌కు వచ్చిన ఆయన చౌరస్తాలో కూర్చొని ఉండగా అకస్మాత్తుగా కాళ్లుచేతులు కొట్టుకుని ఉన్నచోటే కుప్ప కూలి మృతిచెందారు. ముందున్న కూరగాయలు అమ్మే వ్యక్తులు చూసే సరికి మృతిచెందడంతో విషయాన్ని గ్రామస్తులకు తెలుపగా వారు కుటుంబీకులకు సమాచారం అందించారు. ఆయన కూమారులు ఇద్దరు మహారాష్ట్రకు వలస వెళ్లగా బుగ్నానాయక్ మక్తవెంకటాపూర్ లో ఒక్కరే ఉంటున్నారు.

విద్యార్థులను ఆకట్టుకునేలా బోధన ఉండాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈవో చంద్రప్ప

బంట్వారం, జూలై 31: ప్రతి విద్యార్థిని ఆకర్శించేలా విద్యా బోధన ఉండాలని ఎంఈవో చంద్రప్ప పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని తొరుమామిడి పాఠశాలలో స్కూల్ కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులను ఉన్నతంగా తీర్చి దిద్దాల్సింది ఉపాధ్యాయులేనని చెప్పారు. ప్రతి యేటా నిర్వహించే న్యాక్ టెస్ట్‌లో విద్యార్థులు ప్రతిభ కనబర్చి ఎన్నికయ్యేలా చూడాలన్నారు. దీంతో మనందరికీ, మన పాఠశాలలకు మంచి గుర్తింపు వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్‌లు శివయ్య, సాయి కీర్తన, వెంకటేశం, ప్రణిత, ప్రధానోపాధ్యాయులు విక్రమ్‌రెడ్డి, సుధాకర్ పాల్గొన్నారు.

బాల్యవివాహాలు చేస్తే కఠిన చర్యలు: ఎస్ఐ

బాల్య వివాహాలపై అవగాహన కల్పిస్తున్న ఎస్సై మధుసూదన్ రెడ్డి

పూడూరు, జూలై 31: విద్యార్థినులను ఎవరైనా ఆకతాయిలు హేళన చేస్తూ మాట్లాడితే వెంటనే 100కు డయల్ చేయాలని చంగముల్ పోలీస్‌స్టేషన్ ఎస్ఐ మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం పూడూరు మండల పరిధిలోని మోడల్ స్కూల్లో బాలికలకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్య వివాహాలు చేస్తే చట్ట పరంగా కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. సెల్ ఫోన్లో వచ్చే అవసరం లేని లింకులను ఓపెన్ చేయడం గానీ, లైకులు కొట్టడం గానీచేయకూడదని సూచించారు. సాధ్యమైనంతవరకు విద్యార్థులు సెల్ ఫోన్లకు దూరంగా ఉంటే సైబర్ నేరాలు తగ్గుతాయన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ శ్రీదేవి, పోలీసు సిబ్బంది, ఉపాధ్యాయులు ఉన్నారు.

బదిలీపై వెళ్లిన పంచాయతీ కార్యదర్శికి సన్మానం

పూడూరు, జూలై 31: ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించే కార్యదర్శులను ప్రతి ఒక్కరూ అభిమానిస్తారని మాజీ సర్పంచులు జయమ్మ, షకీల్ పేర్కొన్నారు. బుధవారం పూడూరు మండలం అంగడి చిట్టెంపల్లి గ్రామ పంచాయతీ సెక్రెటరీ మల్లేశంగౌడ్ బదిలీపై వెళ్లారు. ఆయనకు గ్రామంలోని పలువురు నాయకులు గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఎనిమిది సంవత్సరాల నుంచి గ్రామంలో చేసిన సేవలను స్థానిక నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లక్ష్మి, మాజీ ఎంపీటీసీ బండల నాగమణి, రవి, విఠలయ్య, చెన్నయ్య గౌడ్, దాస్, మాజీ వార్డ్ మెంబర్లు తదితరులు ఉన్నారు.

రెడ్డి సంఘం భవన నిర్మాణానికి విరాళం

ధారూరు, జూలై 31: వికారాబాద్ మండల పరిధిలోని రాళ్ల చిట్టెంపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించనున్న రెడ్డి సంఘం నూతన భవన నిర్మాణానికి రూ లక్ష విరాళాన్ని బుధవారం ధారూరు పీఏసీఎస్ మాజీ చైర్మన్ జైదుపల్లి హనుమంత్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు హనుమంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం సభ్యులు దివాకర్ రెడ్డి, సీతారాం రెడ్డి తదితరులు ఉన్నారు.

పనులు చేయకున్నా ఉపాధి కూలీ..డీఆర్‌డీవోకు ఫిర్యాదు

పరిగి, జూలై 31 : పరిగి మండలం లోని మిట్టకోడూర్ గ్రామంలో ఉపాధిహామీ పథకంలో పని చేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ మల్లయ్య తమ అనుకూల వ్యక్తులు కొందరు ఉపాధి పనులు చేయకున్నా వారికి హాజరు వేసి, బిల్లులు చెల్లించారని గ్రామస్తులు డీఆర్‌డీవోకు బుధవారం ఫిర్యాదు చేశారు. ఉపాధి పనులకు రాని వారికి హాజరు వేసి, కూలీ డబ్బులు వారి ఖాతాలలో జమ చేయించి సగం వాటా తీసుకొని అవినీతి, అక్రమాల కు పాల్పడుతున్నారని వారు పేర్కొన్నారు. వెంటనే ఈ విషయమై చర్యలు తీసుకొని ఫీల్డ్ అసిస్టెంట్‌ను సస్పెండ్ చేయాలని, సంబంధిత డబ్బులు రికవరీ చేయాలని వారు డీఆర్‌డీవోను కోరారు.

చట్టం ముందు అందరూ సమానులే

సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ మురళీధర్

కులకచర్ల, జూలై 31 : పౌరహక్కుల దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని తిర్మలాపూర్ గ్రామంలో బుధవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కులకచర్ల తహసీల్దార్ మురళీధర్ హాజరై బాల్యవివాహాలను అరికట్టడం, అంటరానితనం రూపుమాపడం, బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన వంటి విషయాలపై అవగాహన కల్పించారు. చట్టం ముందు అందరూ సమానులే అని, చట్టం ఎవరికీ చుట్టం కాదని తెలిపారు. చట్టవ్యతిరేకమైన పనులు చేస్తే అటువంటి వారిపై చర్యలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ శీనయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉద్యోగికి పదవీ విరమణ సహజం

మల్లారెడ్డికి జ్ఞాపికను అందజేస్తున్న డీఈ భానుప్రసాద్

బొంరాస్‌పేట, జూలై 31 : ప్రభుత్వ శాఖల్లో పనిచేసే ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ సహజమని ట్రాన్స్‌కో తాండూరు డీఈ భానుప్రసాద్ అన్నారు. బొంరాస్‌పేట 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్‌లో ఆపరేటర్‌గా విధులు నిర్వహించి బుధవారం పదవీ విరమణ చేసిన మల్లారెడ్డికి సబ్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన పదవీ విరమణ సన్మాన సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఈ మాట్లాడుతూ విద్యుత్ శాఖలో 20 ఏళ్లుగా మల్లారెడ్డి విశేషమైన సేవలు అందించి అందరి మన్ననలు పొందారని పేర్కొన్నారు. అనంతరం ఆపరేటర్‌ను డీఈతో పాటు కొడంగల్ ఏడీఈ నవీన్‌కుమార్, మండల ఏఈ నాగరాజు, తోటి ఉద్యోగులు శాలువాలు, పూల మాలలతో ఘనంగా సత్కరించారు.

ఘనంగా చిన్న మొహర్రం

బొంరాస్‌పేట, జూలై 31 : బొంరాస్‌పేట మండల కేంద్రంలో చిన్న మొహ్రరం పండుగను బుధవారం ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. పది రోజుల కిందట ప్రతిష్టించిన పీర్లను బుధవారం గ్రామంలో ఊరేగించారు. ప్రజలు పీర్లనుఉ దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. మహిళలు ఉత్సాహంగా బతుకమ్మ ఆడగా యువకులు అలై ఆడారు.

వైభవంగా విగ్రహ ప్రతిష్ఠాపన

దోమ, జూలై 31:గ్రామ దేవతల పట్ల ప్రతి ఒక్కరూ భక్తి భావం కలిగి ఉండి సమాజ హితవు కోసం కృషి చేయాలని దోమ మండల మాజీ జెడ్పీటీసి లక్ష్మయ్య ముదిరాజ్, మండల సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు రాజిరెడ్డి అన్నారు.బుధవారం దోమ మండల పరిదిలోని లింగన్‌పల్లి గ్రామ శివారులో నూతన పోచమ్మ ఆలయంలో జరిగిన విగ్రహ ప్రతిష్ఠాపనా కార్యక్ర మంలో పాల్గొని హోమాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు.